RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

చిత్తూరు/తిరుపతి

సంపుటి : 3 సంచిక : 1045 శుక్రవారం 17 ఏప్రిల్ 2026

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## సత్యం, దయ, క్షమ

## జీవన మార్గదర్శకాలు

- శ్రీవేంకటేశ్వరుడు కరుణామయుడు
- బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు


**తిరుపతి, పబ్లిక్ టుడే:** నిత్య జీవితంలో సత్యం, దయ, క్షమ వంటి సద్గుణాలను ఆచరించడం ద్వారా మనిషి జీవితం సార్ధకమవు తుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ధార్మికోపన్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా "నిత్య జీవితంలో ధర్మాచరణం" అనే అంశంపై ఉపన్యసించిన ఆయన, కాలానుగుణంగా ధర్మంలో మార్పులు వచ్చినా సత్యం ఎప్పటికీ నిలకడగా ఉంటుందని తెలిపారు. సత్యం, అహింస, దయ, క్షమ, సహనం వంటి గుణాలు ధర్మానికి మూలాధారాలని, ఇవే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని చెప్పారు. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ భగవంతుని సాన్నిధ్యం తప్పక ఉంటుందని, శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ

2 లో




# ముగిసిన చంద్రబాబు మార్క్ రాజకీయం

- లోకేష్ వర్గానికే పెద్దపీట
- రెడ్లకు తగ్గిన ప్రాధాన్యత
- మాజీ సిఎంల కుటుంబాలకు మొండి చేయి
- సీనియర్లకు దక్కని పదవులు
- సర్వత్రా అసంతృప్తి



**రాయలసీమ బ్యూరో పబ్లిక్ టుడే:** బుధవారం ప్రకటించిన టిడిపి జాతీయ, రాష్ట్ర కమిటీలలో పూర్తిగా నారా లోకేష్ రూపొందించారని పార్టీ వర్గాలు భావిస్తున్నారు. ఈ కమిటీలలో లోకేష్ తన వారికే అధికశాతం పదవులు ఇచ్చారు. ఒకవిధంగా చూస్తే రాయలసీమ జిల్లాల్లో సీనియర్ల పేరుతో చంద్రబాబు మనుషులు అనుకున్న వారినందరిని పక్కన పెట్టారు. ముఖ్యంగా బలమైన రెడ్డి సామాజిక వర్గం నేతలకు షాక్ ఇచ్చారు. టిడిపి జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగనున్నారు. అయితే లోకేష్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియమితులయ్యారు. అంటే ఇక నుంచి చంద్రబాబు రబ్బర్ స్టాంపు అధ్యక్షుడుగా మారక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావును కొనసాగిస్తూనే, పొలిట్ బ్యూరోలో 29 మందికి చోటు కల్పించారు. ఇందులో సీమకు ప్రాతినిధ్యం కల్పించలేదు. జాతీయ కమిటీలో 31 మంది, రాష్ట్ర కమిటీలో 185 మందికి అవకాశం కల్పించారు.

2 లో

## సెన్సస్ ఆపరేషన్స్‌ను నిర్వహించేందుకు సిద్ధం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి పబ్లిక్ టుడే, ఏప్రిల్ 16 :** జిల్లాలో జరగబోయే 2026 -2027 సెన్సస్ ఆపరేషన్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం స్థానిక జిలా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 2026 -2027 సెన్సస్ కార్యక్రమంపై డీ ఆర్ ఓ నరసింహులు, మీడియా ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం

2 లో



## ముగిసిన చంద్రబాబు

# మార్కు రాజకీయం !

(మొదటి పేజీ తరువాయి)

అన్ని కమిటీల్లో మహిళలకు 24 శాతం పదవులు ఇచ్చారు. రాష్ట్ర కమిటీలో 40 శాతం బీసీలు, 25 శాతం ఎస్సీలకు స్థానం కల్పించారు. ఎస్టీలకు 3.8శాతం, మైనారిటీలకు 7 శాతం అవకాశం కల్పించారు.అయితే కర్నూలు జిల్లాకు చెందిన మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి, కుమారుడు సూర్య ప్రకాష్ రెడ్డి, మరో మాజీ ముఖ్య నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తమ్ముడు కిశోర్ కుమార్ రెడ్డిలను పార్టీ పదవుల నుంచి తప్పించారు. గతంలో పొలిట్ బ్యూరో లో ఉన్న కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి భర్త ఆర్ శ్రీనివాసులు రెడ్డిని జోన్ కోఆర్డినేటర్ గా పరిమితం చేశారు. పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిని జాతీయ ఉపాధ్యక్షునిగా నియమించారు. అనంతపురం జిల్లానుంచి దీపక్ రెడ్డి జాతీయ అధికార ప్రతినిధి అయ్యారు. మిగిలిన ప్రముఖ నేతలు కొందరిని పక్కన బెట్టారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన దొరబాబు, సురేంద్ర కుమార్, గౌనివారి శ్రీనివాసులు, పరసా రత్నం, డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి, డాక్టర్ సప్తగిరి ప్రసాద్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, రెడ్డివారి గురవారెడ్డి, మబ్బు దేవనారాయణ రెడ్డి, సూరా



సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ తదితర నేతలను పార్టీ పదవుల నుంచి తొలగించారు. తిరుపతికి చెందిన ఎన్ విజయకుమార్ ను జాతీయ అధికార ప్రతినిధిగా, జి నరసింహ యాదవ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, గురజాల మాల్యాద్రిని నాలెడ్జ్ కమిటీ చైర్మన్ గా, రవి నాయుడును కార్య నిర్వాహక కార్యదర్శిగా,అనితా యాదవ్, పురిమిట్ల కుమారులను కార్యదర్శులుగా నియమించారు. అంటే తిరుపతి నగరం నుంచే అరుమందికి పదవులు దక్కాయి. కాగా శ్రీకాళహస్తికి చెందిన దశరథ ఆచారి, సత్యవేడుకు చెందిన డాక్టర్ చందన స్రవంతిని కార్యదర్శులుగా నియమించారు.

పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమరనాథ రెడ్డిని తిరిగి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జి డి నెల్లూరు నియోజక వర్గానికి చెందిన భీమినేని చిట్టిబాబు నాయుడును రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా, కె అరుణను కార్యదర్శిగా నియమించారు. నగరి నుంచి లక్ష్మీ ప్రసన్న , మీరా నేతాజీకి కార్యదర్శులుగా చోటు కల్పించారు. రెడ్డి సామాజిక వర్గానికి బలమైన స్థావరంగా చెప్పబడే రాయలసీమ నుంచి నలుగురు రెడ్లకు మాత్రమే పదవులు దక్కాయి. కమ్మ సామాజిక వర్గం నుంచి నలుగురిని పదవులు వరించాయి. బలిజ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత దొరక లేదు. దీనితో చాలా మందిలో అసమ్మతి వ్యక్తం అవుతోంది.

---

### సత్యం, దయ, క్షమ

## జీవన మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

నిత్య జీవితంలో ధర్మాచరణకు పెద్దపీట వేయాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను గౌరవించడం, గురువులను స్మరించడం, పెద్దలను ఆదరించడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం మన బాధ్యత అని చెప్పారు. సనాతన ధర్మంలో తల్లికి అత్యున్నత స్థానం ఉందని, తల్లిని ప్రేమగా చూసుకోవడం, సేవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని వివరించారు. అలాగే గోసేవ సనాతన ధర్మానికి ప్రాణస్వరూపం అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ గోవులను సంరక్షించి సేవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ధర్మాచరణలో ఓర్పు ముఖ్యమైన గుణమని, ఓర్పును మించిన ధర్మం లేదని చెప్పారు. శ్రీవేంకటేశ్వర స్వామివారు క్షమాగుణంతో భక్తులపై అపార కరుణ చూపుతున్నారని పేర్కొన్నారు. ధర్మబద్ధమైన జీవన విధానం ద్వారా వ్యక్తిగత శాంతి, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సత్యం, దయ, క్షమ వంటి విలువలను ఆచరిస్తూ జీవించడమే నిజమైన భగవద్భక్తి అని పిలుపునిచ్చారు. చాగంటి వారి ఉపన్యాసాన్ని వినేందుకు విచ్చేసిన భక్తులతో మహతి కళాక్షేత్రం కిక్కిరిసిపోయింది. ఆయన అందించిన ఆధ్యాత్మిక సందేశాలు శ్రోతలను ఆలోచనలో ముంచెత్తి, భక్తి భావాన్ని పెంపొందించాయి. సమాజంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వేదాలు, ఉపనిషత్తులు, వేదాంగాల సారాంశాన్ని ప్రజలకు సులభంగా అందిస్తూ విలువలను పెంపొందించాలని చెప్పారు. టీటీడీ భక్తులకు నిరంతర సేవలు అందిస్తూ, ప్రతి రోజూ ఎందరో భక్తులకు అన్నప్రదాలున్నట్లు తెలిపారు. “భక్తుల సేవే -- భగవంతుడి సేవ” అనే భావంతో పనిచేస్తున్న టీటీడీ ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక ఉపశమనాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిని టిటిడి అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో ( వైద్యం, విద్య) డా.ఎ.శరత్, సివిఎస్వో కేవీ మురళీకృష్ణ ఘనంగా సత్కరించింది స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో (విద్య, ఆరోగ్యం) డా. ఎ. శరత్, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, సిపిఆర్ఓ డాక్టర్ టి. రవి, డిపిపి అదనపు కార్యదర్శి కళ్యాణి, డిప్యూటీ ఈవోలు గోవింద రాజన్, ఆనందరాజు, పలువురు అధికారులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### సెన్సస్ ఆపరేషన్స్‌ను

## నిర్వహించేందుకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించిన 2026-27 సెన్సస్ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర స్థాయిలో సెన్సస్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు చార్జ్ ఆఫీసర్లుగా పనిచేస్తున్నారన్నారు. జిల్లాను మొత్తం 42 చార్జ్‌లుగా విభజించినట్లు, ఇందులో 36 మండలాలు, 5 మున్సిపాలిటీలు మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రత్యేక చార్జ్‌గా ఏర్పాటు చేసినట్లు వివరించారు. సెన్సస్ నిర్వహణకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లాలో చార్జ్ ఆఫీసర్లకు మూడు రోజులపాటు సమగ్ర శిక్షణ, హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌లు నిర్వహించినట్లు చెప్పారు. ఈ నెల 23వ తేదీ నుండి ఎన్యూమరేటర్లకు తుది దశ శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈసారి సెన్సస్ ప్రత్యేకతగా 100% ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడం ముఖ్యాంశమని తెలిపారు. ఎన్యూమరేటర్లకు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా డేటా సేకరణ జరుగుతుందని, దీని వలన సమయం ఆదా కావడంతో పాటు డేటా సేకరణ ఖచ్చితత్వం పెరుగుతుందని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' విధానాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ విధానం ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. మే 1 నుండి హౌస్ లిస్టింగ్ దశ ప్రారంభమవుతుందని, ఈ దశలో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి గృహాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 2027లో జనాభా లెక్కింపు రెండో దశగా నిర్వహించబడుతుందని చెప్పారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా నిజమైన వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని ప్రజలకు సెన్సస్ పై అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, మీడియా సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు.సుమారు 15 సంవత్సరాల తరువాత నిర్వహిస్తున్న ఈ సెన్సస్‌ను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అందరి సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

## - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్






**తిరుపతి పబ్లిక్ టుడే, ఏప్రిల్ 16 :** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ.. జిల్లాలో విద్యాశాఖ మంచి కార్యక్రమాలతో ముందుకెళుతుందని డ్రాప్ ఔట్ లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యాసనం అందించేలా ఉపాధ్యాయులందరూ దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీలోని ఆడిటోరియం నందు మన సంకల్పం విద్యా ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్, (+ఖీంచీ) ఫౌండేషనల్ లెటర్స్ న్యూమరసి, ఆర్వో ప్లాంట్ నిర్వహణ పై జిల్లాలోని హెచ్ఎం లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్..జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అభ్యసనం తో పాటు జిల్లాలో విద్యా శాఖమంచి కార్యక్రమాలలో ముందుకెళుతుందన్నారు మంత్రి ఎప్పటికప్పుడు విద్యాశాఖ పై అనేక సూచనలు ఇస్తున్నారని డ్రాప్ ఔట్ లేకుండా చూడడంతో పాటు నాణ్యమైన విద్య అభ్యసన అందించేది దిశగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో డ్రాప్ అవుట్స్ ఉన్న సుమారుగా 7,500 మంది ఉన్నారు వాళ్ళు చదువుకు దూరమై రేపు ఏమవుతారు అనేది ఉపాధ్యాయులు ఆలోచించాలన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న అమ్మాయిలు జిల్లాలో 20, 23 శాతం మంది ఉన్నారని శిశు సంక్షేమ శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖలు కలిసికట్టుగా సమన్వయం చేసుకుంటే ఇలాంటి బాల్య వివాహాలను జరగకుండా చూడవచ్చు అన్నారు. పాఠశాలకు ప్రారంభానికి ఇంకా సమయం ఉంది కనుక బడి వీడు పిల్లలను బడిలో చేర్పించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులందరూ భారంగా కాకుండా బాధ్యతగా తీసుకొని విద్యార్థుల ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలనే తెలిపారు. జిల్లాలో పదవ తరగతి ఇంటర్మీడియట్ లో జరిగిన పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చాయని, రాబోయే సంవత్సరంలో కూడా జిల్లాను ముందంజలో ఉంచాలని తెలిపారు. అన్నారు. కావున ఉపాధ్యాయులు విద్యార్థులకు రోల్ మోడల్ గా ఉండాలనే తెలిపారు. జిల్లాలో వెనుకబడి ఉన్న మండలాలలో కూడా మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ... 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో అనేక రకాలైన కార్యక్రమాలు అమల్లో భాగంగా అపార ఐడి నమోదు, పరీక్ష పే చర్చ, రిజిస్ట్రేషన్ స్కూల్స్ రిస్ట్రక్చర్ మెగా పీటిఎం, వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుంచి విజయవాడ తీసుకువెళ్లే విషయంలో దాదాపు 3000 మందిని ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకెళ్లడం జరిగిందన్నారు. అన్ని కార్యక్రమాల్లో కూడా మన గౌరవ కలెక్టర్ యొక్క ఆదేశాలు, సూచనల మేరకు మనం చేస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో, రెండో స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరం 2026-27 విద్యా సంవత్సరానికి ఎన్రోల్మెంట్ డ్రైవ్ కు దృష్టి పెట్టాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలి అనే పట్టుదలతో ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎన్రోల్మెంట్ కు సంబంధించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నో అడ్మిషన్ బోర్డులు పెట్టేలా ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలన్నారు. గ్రామ స్థాయి వార్డు స్థాయిలో ఎన్విరాన్మెంట్ డ్రైవ్ పై డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని తెలిపారు. ప్రతి పిల్లవాడు కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఈ విద్యా సంవత్సరం మనం యాక్షన్ ప్లాన్ తీసుకోవాలి అని అన్నారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి వాళ్ళందరూ కూడా బడిలో చేరేలా సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ లు సహకారం కూడా ఉండాలన్నారు.

అందులో భాగంగానే మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సింగిల్ టీచర్ లను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. మీకు దగ్గరలో ఉన్న ప్రతి పాఠశాలలో కూడా ఎన్రోల్మెంట్ అయ్యేలా మౌత్ పబ్లిసిటీ ద్వారా తెలిసేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాల 'నో చైల్డ్ లెఫ్ట్ బిహైండ్' (చీశీ జష్ట్రఱశ్రీస ూవట్ దీవష్ట్రఱఅస) అనే లక్ష్యంతో పని చేయాలన్నారు.ప్రతి పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్స్ అందిస్తున్నామని ఆ కిట్స్ లో యూనిఫామ్, బుక్స్, సాక్స్ అదేవిధంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ అన్ని రకాల స్టేషనరీ ఐటమ్స్ తో సహా బ్యాగులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ గారు మన విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులందరూ కూడా ముఖ్యంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ వంటి విషయాలపై ప్రాధాన్యత తీసుకొని మన జిల్లాను రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలబెట్టేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగణన 2027 స్వీయ గణన లో భాగంగా జిల్లా కలెక్టర్ డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ తో కలిసి స్వీయ గణన ( ఎలా నమోదు చేయాలి అనే విషయంపై ఉపాధ్యాయులందరికీ విపులంగా వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సి ఎం ఓ సురేష్ బాబు, ఎంఈఓలు, డిప్యూటీఈవో లు, జిల్లాలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# జనగణను సమగ్రంగా నిర్వహించండి

**రామచంద్రపురం పబ్లిక్ టుడే:** జాతీయ జనగణను సమర్థవంతంగా నిర్వహించాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశపు మందిరంలో జనగణన పై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణలో కుటుంబాల సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలన్నారు. ప్రతి ఎన్యూమరేటర్లు మొదట ఇండ్ల గణన చేయాలన్నారు. జన గణనపై ఏవైనా అనుమానాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1855 నంబర్కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఫీల్డ్ ట్రైనర్ లు పివీఎస్ ఎన్ రాజు, బి గుర్రప్పలు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మొదట ఇండ్లగణన, స్వీయ జనగణన ఎలా చేయాలన్న దానిపై సమర్థవంతమైన శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అమృత, డిప్యూటీ ఎంపీడీవో ( స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డ్) తేజోవతి, డి చంద్రకళ, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# రైతుల మధ్య భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే



**రామకుప్పం, ఏప్రిల్ 16 పబ్లిక్ టుడే:** రీ సర్వే ద్వారా రైతుల మధ్య భూ హద్దులు సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కాగలద తహసిల్దార్ కౌలేష్ తెలిపారు. గురువారం మండలంలోని 89 పెద్దూరు గ్రామపంచాయతీలో భూ సర్వే కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పాసు పుస్తకాలు, అడంగల్, వన్ బి లలో పేర్లు, భూమి ఎక్కువ విస్తీర్ణం, తక్కువ విస్తీర్ణం తదితర తప్పిదాలు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ కార్యదర్శి కామరాజు నాయక్ రెస్కో సభ్యుడు మనోహర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**రామకుప్పం ఏప్రిల్ 16 పబ్లిక్ టుడే:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యం కోసమే టాటా సంజీవిని ప్రాజెక్టును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ప్రారంభించిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ ఐపీఎస్ అధికారి వికాస్ మర్మత్, ఏపీ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. గురువారం రామకుప్పం మండలంలోని వీర్నమల, విజలాపురం, రామకుప్పంలో టాటా సంజీవిని పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో వివిధ ఆరోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు టాటా సంజీవిని ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. సీఎం చంద్రబాబు ముందు చూపుతో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షల కోసం గంటల తరబడి నిరీక్షణ లేకుండా టోల్ ఫ్రీ నెంబర్ 155337 ద్వారా డాక్టర్ అపాయింట్మెంట్ తీసుకునే వెసులుబాటు కల్పించారన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరి దగ్గరికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు విస్తృతంగా పర్యటించి ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని టాటా సంజీవితో సమస్యలు పరిష్కరించాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రిలో మందులు నిల్వ ఉంచుకొని పంపిణీ చేయాలని, ఇతర మౌలిక సదుపాయాలకు చర్యలు తీసుకుంటామన్నారు. సంజీవిని ప్రాజెక్టుపై విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ మాజీ మండలాధ్యక్షులు ఆనంద రెడ్డి ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, నేతలు సీతాపతి, గుర్రప్ప, రామకృష్ణప్ప, విశ్వనాథ్, రవి రెడ్డి, రఘు, శంకరాచలం, బాలురాజు, సుబ్రి, ఆదిల్, మంజునాథ్, బాలకృష్ణ, సురేష్,సాగర్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఈట్ స్ట్రీట్

**- ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్**



**తిరుపతి పబ్లిక్ టుడే:** నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, కమిషనర్ ఎన్.మౌర్య గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు కోటి అరవై మూడు లక్షల రూపాయల నిధులతో 14 కంటైనర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని రకాల ఆహార పదార్థాలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చామని ఆయన తెలిపారు. స్థానికులు , భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తిరుపతిలో ప్రజలకు, యాత్రికులకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా ఈట్ స్ట్రీట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రుచి, నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. కుటుంబం మొత్తం సరదాగా ఇక్కడకు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా నేషనల్ హెల్త్ మిషన్, నగరపాలక సంస్థ నిధులతో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. నాణ్యత, శుభ్రతతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా కంటైనర్లు ఏర్పాటు చేశామని ఆమె చెప్పారు. మే 1వ తేదీ నుండి అన్ని దుకాణలు అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు. నగర ప్రజలతో పాటు యాత్రికులు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, మాజీ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో శాస్త్రీయంగా నీటి సరఫరా

**తిరుపతి పబ్లిక్ టుడే, ఏప్రిల్ 16:** జలంధార కార్యక్రమం ద్వారా చెరువులకు తక్కువ ఖర్చుతో శాస్త్రీయంగా నీటి సరఫరా అయ్యేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఎర్రావారిపాలెం మండలం లో జలధార కార్యక్రమ పనులను సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీటి భద్రత, భూగర్భ జలాల పునరుత్పాదకత, సుస్థిర నీటి నిర్వహణ లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలధార కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, ఇందులో భాగంగా నీటి సంఘాల వారితో కూడా టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారన్నారు. జలధార కార్యక్రమం ద్వారా ఎర్రావారిపాలెంలో వర్షపు నీరు చెరువులకు వెళ్ళే కాలువల పునరుద్ధరణ చేయడం, చెరువులకు నీరు అందేలా చేయడం వంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. దీని ద్వారా తక్కువ ఖర్చుతో ఆయకట్టు స్థిరీకరణతో పాటు భూగర్భ జల మట్టం పెరుగుతుందన్నారు. జలధార కార్యక్రమం ద్వారా శాస్త్రీయంగా పెద్ద ఎత్తున ప్రణాళికలు రూపొందించి ఎక్కువ శాతం చెరువులకు నీరు చేరేలా చూసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో భాగంగా వర్షపు నీటి ఫీడర్ చానల్స్, చెరువులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, ఇంజనీరింగ్ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# మా అధినేత క్షమాభిక్షతో చైర్మన్ పదవి

## - తెదేపా సీనియర్ నేత చౌడప్ప వెల్లడి



**వి.కోట, పబ్లిక్ టుడే :** మా అధినేత చంద్రబాబు నాయుడు భిక్షతో చైర్మన్ పదవులు రాష్ట్రమంతా వచ్చాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చౌడప్ప వెల్లడించారు.మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అధినేత క్షమాభిక్షతో రాష్ట్రమంతా జిల్లా పరిషత్ చైర్మన్లు మరియు ఎంపీపీలు జడ్పిటిసిలు ఎంపీటీసీలు అయ్యారు తప్ప మేము ప్రజల్లోకి వచ్చి ఉంటే మీరందరూ ఓడిపోయే వారిని ఆయన సవాల్ విసిరారు.ప్రజల అభివృద్ధికి నోచుకోలేని మీరా తెలుగుదేశంపై విమర్శలు గుప్పిస్తున్నారని వైసిపి నేతలను హెచ్చరించారు.వి,కోట గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ తరఫున గట్టిగా ప్రజల్లో తిరిగి ఉంటే వీకోట సర్పంచిగా గెలిచేవారానని ప్రశ్నించారు?. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పాఠశాల నిధులను మండలంలో 200 పైగా పాఠశాలలుంటే 20% కూడా నాడు నేడు పనులను చేయకుండా లక్షల రూపాయలు దోచుకున్నారని మండిపడ్డారు. మండలంలో అనేక పాఠశాలలు మట్టి గోడలుగా దర్శనమిస్తున్నాయని విమర్శించారు.ప్రజలకు నవరత్నాలు ద్వారా మేలు జరగలేదు గానీ నవగ్రహాల లాగా ప్రజలను శనీశ్వరుడు పట్టినట్లు ఐదు సంవత్సరాలు పీడించినందుకు ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. మాజీ మండల కార్యదర్శి సోము మాట్లాడుతూ ఎంపీపీ యువరాజుకు చాలెంజ్ విసురుతూ ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హత లేని నీవు, ముగ్గురు బిడ్డల్లో మగ బిడ్డని దాచి పెట్టావా అని ప్రశ్నించారు. నా చాలెంజెని స్వీకరించి ఇప్పటికి కూడా మించిపోయింది లేదు రా ఎంతమంది బిడ్డలు మండల ప్రజలకు తెలుసునన్నారు. మండల కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వెంకట గౌడ మరియు మాజీ సర్పంచ్ బిళ్ళపై తెలిసి మాట్లాడండి, తెలియక మాట్లాడుతున్నారని అప్పటి రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్లకు గాను ఏషియన్ బ్యాంకు నుండి నిధులు మంజూరైనప్పటికీ భూమి పూజ అనంతరం జరిగిన ఎన్నికల్లో వైయస్సార్ అధికారంలోకి రావడంతో తెలుగుదేశం హయాంలో మంజూరు చేసినటువంటి నిధులు రెండు సంవత్సరాల తర్వాత సిసి రోడ్లు వేశారు. పదే పదే పదే అంబేద్కర్ భవన్,బీసీ భవన్,కోల్డ్ స్టోరేజ్, స్టేడియంలకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 25% నిధులతో పనులను ప్రారంభించిన భవనాలను అర్థాంతరంగా రద్దుచేసి వీటికి కేటాయించిన నిధులను పక్కదోవ పట్టించినది వైయస్సార్ ప్రభుత్వమే కదా అన్నారు.విశ్వనాథ్ మాట్లాడుతూ గడిచిన పాలనలో అన్ని కార్పోరేషన్లకు చైర్మన్ లను నియమించారని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి పొందేందుకు ప్రయత్నం చేస్తే నవరత్నాలు వస్తున్నాయని అన్ని కార్పొరేషన్లకు చెందిన కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులను ఇష్టానుసారంగా వాడుకొన్నారని గుర్తు చేశారు. మాజీ కో ఆప్షన్ సభ్యులు రోహుల్ల మాట్లాడుత మైనారిటీ వసతి గృహానికి కేటాయించిన భూమిలో మాజీ ఎమ్మెల్యే ఒక ఎకరా స్మశానానికి ఇవ్వడం దారుణం అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో షాదీ మహల్ పూర్తి చేస్తామని గుర్తుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామ్మూర్తి, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సభ్యులు డైరెక్టర్ ధీరజ్, రాము, గౌస్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

---

# డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియామకంపై హర్షం

## - ఈశ్వరవాకలో మిన్నంటిన టీడీపీ సంబరాలు





**చిట్టమూరు, పబ్లిక్ టుడే:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియమితులవ్వడం పట్ల గూడూరు నియోజకవర్గవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో చిట్టమూరు మండలం ఈశ్వరవాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి.చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షులు వనపర్తి కిషోర్ నాయుడు సూచన మేరకు, సొసైటీ చైర్మన్ గుండుబోయిన కస్తూరయ్య సలహాతో ఈ వేడుకలు జరిగాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చి బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.

**ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా పదవి – ఎల్లసిరి నాగార్జున:** ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎల్లసిరి నాగార్జున మాట్లాడుతూ, పాశం సునీల్ కుమార్ కష్టానికి, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతకు ఈ పదవి దక్కిందని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే  ఈ నియామకం పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ, సునీల్ కుమార్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి సునీల్ కుమార్ మరింత కృషి చేస్తారని, ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని నాగార్జున ధీమా వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో టీడీపీ యువ నాయకులు రవి, మురళి, శ్రీను, సీనియర్ నాయకులు సుబ్బయ్య, సురేష్ పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు ఈశ్వర్, మనీ, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీడీపీ పొలిటి బ్యూరో సభ్యులుగా

# చిత్తూరు ఎంపీ దగ్గుమల ప్రసాదరావు ఎంపిక

**చిత్తూరు, పబ్లిక్ టుడే:** టిడిపి అత్యున్నత నిర్ణయాధికార మండల అయిన పొలిట్ బ్యూరోలో చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావుకు స్థానం లభించడం అరుదైన గౌరవం అని ఎంపీపీ ఆర్ ఓ వెంకటసుబ్బయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా నేడు ప్రకటించారు రాజకీయాల్లోకి అనూహ్యంగా అడుగుపెట్టి భారీ మెజారిటీతో ఎంపీగా విజయం సాధించిన దగ్గుమల్ల ప్రసాదరావుకు ఈ పదవి దక్కడం విశేష ప్రాధాన్యత సంతరించుకుందని ఆయన తెలిపారు ఆయన జూన్ 22 న లోక్సభలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా నియమితులయ్యారని ఆయన గుర్తు చేశారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను జిల్లా ప్రజలు ముఖ్యంగా మామిటలు వచ్చినఎదుర్కొంటున్న సమస్యలను ఆయన పార్లమెంటులో ప్రశ్నించారని ఆయన తెలిపారు. తన ప్రతిభను చూసి చంద్రబాబు నాయుడు మన్ననలు పొందాల రని అత్యున్నత స్థానమైన పొలిట్ బ్యూరోకు ఎన్నిక కావడం సంతోషకరమని ఆయన అన్నారు. ప్రతిష్టాత్మక వేదికలో దగ్గు మల ప్రసాదరావు చోటు సంపాదించడం ఆయన రాజకీయ ప్రస్థానానికి పెద్ద మేలు రాయిగా ఆయన అభివర్ణించారు. సుదీర్ఘకాలం ఆదాయపు పన్ను శాఖలో ఉన్నతాధికారిగా సేవలందించిన ఆయన హైదరాబాద్ నుంచి పూనే వరకు పలు కీలక కేంద్రాల్లో పని చేశారని, హోదా ఆర్థిక ఎలాంటి కొరత లేని పరిస్థితుల్లోనూ ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ముందు స్వచ్ఛంద పదవి విరమణ చేశారని ఆయన గుర్తు చేశారు. చిన్ననాటి నుంచి సేవా భావం కలిగిన ఆయన స్వ గ్రామంలో లైబ్రరీమించడం పేదలకు ఆర్థిక సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సేవలో సేవలందించారని ఆయన



తెలిపారు. రాజకీయాల్లోకి రావాలని ఆలోచన లేకపోయినా ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో సేవ చేయాలంటే రాజకీయ రంగమే సరైన వేదిక అని ఆయన అభిప్రాయంతో ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు విజన్ ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారని, బాపట్ల నుంచి పోటీ చేయాలనుకున్న చిత్తూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీకి దిగారని ఆయన చెప్పారు. సమస్యలను లోతుగా అధ్యయనం చేయడం రూపొందించిన స్పష్టమైన ఎన్నికల ప్రణాళిక ఆయనకు బలాన్ని ఇచ్చిందని, విద్య, తాగునీరు, పరిశ్రమలు, రైతు సంక్షేమం వంటి అంశాలను ప్రధానంగా తీసుకుని ప్రజలకు వెళ్లడంతో ఆదరణ లభించిందని ఆయన పేర్కొన్నారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దగ్గు మళ్ల తన చురుకుతానాన్ని కొనసాగిస్తూ పార్లమెంటులో చిత్తూరు అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలను ప్రస్తావించారని, ముఖ్యంగా మామిడి రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, మామిడి బోర్డ్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారని ఆయన తెలిపారు. టిటిడి ద్వారా మామిడి గుజ్జు కొనుగోలు చేయాలన్న అంశాన్ని కూడా ప్రస్తావించారని ఆయన పేర్కొన్నారు. పాకాల కాట్పాడి రైల్వే లైన్ వేగవంతం గ్రామీణ రహదారుల నిర్మాణం కేంద్ర విద్యాలయాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై గట్టిగా పార్లమెంటులో వాదించారని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు, జాబ్ మేళాల నిర్వహణ, పరిశ్రమల స్థాపన వంటి అంశాల ముందుకు తెచ్చారని ఆయన తెలిపారు. మహిళా సాధికారత విషయంలో సాయం సంఘాలకు మరింత ఆర్థిక బలం కల్పించాలని పార్లమెంట్లో ఆయన నిలదీస్తారని తెలిపారు. పార్టీ మేనిఫెస్టో రూపకల్పన నుంచి రాజకీయ మార్గదర్శకత్వం వరకు ప్రతి అంశంలో పొలిటి బ్యూరో కీలక పాత్ర పోషిస్తుందని, పార్టీ కమిషన్ను కాపాడడం జిల్లాల వారీగా పార్టీ బలోపేతానికి మార్గ నిర్దేశం చేయడం కూడా మండల బాధ్యతలో ఒకటని ఆయన తెలిపారు. అధినేతకు సలహాలు ఇవ్వడం పొలిటి బ్యూరో కీలకంగా వ్యవహరిస్తుందని అలాంటి కమిటీలో చోటు దక్కడం అత్యున్నత గౌరవమని ఆయన తెలిపారు. తాగునీటి సమస్య, నిరుద్యోగం, రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పనిచేస్తానని, పొలిట్ బ్యూరో సభ్యత్వం ఆయనకు మరింత రాజకీయ బలం ఇవ్వనుందని ఆయన తెలిపారు. చిత్తూరు వానిని రాష్ట్ర జాతీయ స్థాయిలో మరింత బలంగా వినిపించే అవకాశాన్ని కల్పించాలని, సాధారణ సేవా కార్యక్రమాలతో ప్రారంభమైన దగ్గుబాటి ప్రస్థానం ఇప్పుడు టిడిపి అత్యంత వేదిక వరకు చేరడం ఆయన కృషి నిదర్శనమని ఆయన కొనియాడారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**- వాకాడు మండల కాంప్లెక్స్ ఆవరణలో**


**ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శీతల చలివేంద్రం ప్రారంభం**

**వాకాడు, పబ్లిక్ టుడే:** వివిధ పనుల మీద మండల కాంప్లెక్స్ కు వచ్చే ప్రతి వ్యక్తికి ఈ వేసవికాలంలో చల్లని నీటిని అందించే నిమిత్తం ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పువరపు లీలా మోహన్ కృష్ణ శీతల చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం దానిని నేను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని వాకాడు మండల తహసిల్దార్ ఎస్డి ఇక్బాల్ అన్నారు. గురువారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పువరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చే నిమిత్తం శీతల చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని వాకాడు తాసిల్దార్ ప్రారంభించి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయనే స్వయంగా చల్లని నీటిని అందించడం విశేషం. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ప్రజలకు అవసరమైన ఈ చలివేంద్రం ను ప్రతి ఒక్కరూ సభ్యునియోగం చేసుకొని శీతల చలివేంద్రశీ ద్వారా వేసవి దాహార్తిని తీర్చుకోవాలని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని తన చేతుల మీదగా ప్రారంభించడం ఎంతో అభినందించదగ్గ విషయమని ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేయడం చాలా ఆనందదాయకమన్నారు. ఇప్పటికే పలు పర్యాయాలు వాగాడులో జరిగిన కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించడం జరిగిందని నేటికీ ఈ చలివేంద్రం ప్రారంభించడం ద్వారా ఎంత మంచి కార్యక్రమాలను తాను మిస్ అయ్యానని వివిధ పనుల కారణంగానే ఎంవి రావు ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు హాజరు కాలేయకపోయానని నేటితో ఆ సమస్య తీరిందన్నారు.



ఎంవి రావు ఫౌండేషన్ గత 18 సంవత్సరాలలో 11027 కార్యక్రమాలు చేయడం ఇది ఒక గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ అని ఆయన కొనియాడారు. తమ ఫౌండేషన్ చేసే ఈ కార్యక్రమానికి తహసిల్దారు గారు ముఖ్యఅతిథిగా రావడం అభినందనీయమని లీలామోహన్ కృష్ణ అన్నారు. తన తండ్రి దగ్గర విద్యను అభ్యసించిన చిన్నారులు ఇద్దరు ఈ కార్యాలయంలో ఉండటం వల్ల వారి అభ్యర్థన మేరకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని ప్రతి ఒక్కరూ ఈ చల్లని నీటిని తాగి సేద తీరాలని ఆయన కోరారు. అనంతరం తాసిల్దార్ శీతల చలివేంద్రాన్ని ప్రారంభించి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి తాగునీటిని అందించారు. ఈ వేసవి చలివేంద్రం ఆగస్టు వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పువరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి, తహసిల్దార్ ఎస్ డి ఇక్బాల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పామంజి కృష్ణయ్య ఎన్ఎంయు వాక్యాలు డిపో అధ్యక్షులు ప్రశాంత్,ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 18 న ప్రకృతి వ్యవసాయదారుల సమ్మేళనం



**తిరుపతి ప్రెస్ క్లబ్, పబ్లిక్ టుడే:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి దేవస్థానం సన్నిధిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర పకృతి వ్యవసాయదారుల సమ్మేళన కార్యక్రమం ఏప్రిల్ 18న మహతి ఆడిటోరియం నందు ఉదయం 9: గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ ప్రధమ ప్రోత్సహకులు డాక్టర్ కోటపాటి గంగాధరం అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పకృతి వ్యవసాయదారుల సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఐ ఏ ఎస్ టి విజయ్ కుమార్, తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం గురుమూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ చైర్మన్ సావల రేవద్దత్, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని అన్నారు. అన్నం పండించాలంటే రైతు కావాలి రైతు నిలబడాలని, భూసారం, రైతుకు ఆదాయం రావాలంటే గోమాత ఉండాలని, గోవు నుండి వచ్చే పేడని వ్యవసాయానికి వినియోగిస్తే, తద్వారా వచ్చే పంటలు తింటే రైతులు ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు వ్యవసాయం చేయాలని అన్నారు. గోమాతను కాపాడుకుంటే భారతీయులు అందరూ రసాయనాలు లేని గోవుల పేడ పంటలకు వినియోగిస్తే, ప్రజలందరూ ఆ పంటల ద్వారా వచ్చే ఆహారం తిని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, ఉంటారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రెండు రాష్ట్రాల ప్రజలు ఆధ్యాత్మిక మహానుభావులు, సామాజిక వ్యక్తులు, ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప నాయుడు, రాంజీ, జయరాం, పరమేశ్వరి పాల్గొన్నారు.

# టాటా సంజీవని ప్రాజెక్టుపై క్షేత్రస్థాయి అవగాహన

## - పీహెచ్‌సీల తనిఖీ చేసిన కడ పీడి వికాస్ మర్మత్



**శాంతిపురం, పబ్లిక్ టుడే :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో రూపొందించిన 'టాటా సంజీవని' ప్రాజెక్టు ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలం లోని శాంతిపురం పి హెచ్ సి రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కడ పీడీ శ్రీ వికాస్ మర్మత్ సందర్శించారు. పీహెచ్‌సీలలోని రిజిస్టర్లు, మందుల నిల్వలు రోగులకు అందుతున్న సౌకర్యాలను అధికారులు పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. డాక్టర్లు పారామెడికల్ సిబ్బందితో మాట్లాడి, ఆసుపత్రులకు కావాల్సిన అదనపు వసతులు లేదా ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పరిష్కరించాల్సిన అంశాలను నోట్ చేసుకున్నారు. సీఎం ఆలోచన మేరకు హెల్త్ సిస్టమ్‌లో విప్లవాత్మక మార్పులు తెస్తున్న 'టాటా సంజీవని' ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను వివరించారు. టెక్నాలజీ సాయంతో ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందించే ఈ విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తాసిల్దార్ ప్రకాష్ బాబు మెడికల్ ఆఫీసర్లు వంశీకృష్ణ ప్రసాద్ శివకుమారి పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానిక అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. టాటా సంజీవని ప్రాజెక్ట్ గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరికీ వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన ప్రారంభం



**శ్రీకాళహస్తి, పబ్లిక్ టుడే:** భారతదేశ జనగణన-2027 కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో గురువారం ప్రారంభమైంది, ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలోని దేవస్థానం నందు జనగణన-2027 కార్యక్రమాన్ని ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని మొదటి దశ కింద నేటి నుంచి నుంచి ఇళ్ల జాబితా, ఇళ్ల గణన (హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్) ప్రారంభం కానుందని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నామన్నారు. దీంతో పాటు స్వీయ గణన సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. ఈ జనగణన ఓ సమగ్ర, సాంకేతిక ఆధారిత, భద్రతతో కూడిన విస్తృత కార్యక్రమమని చెప్పారు. ప్రజలు స్వీయ గణన ద్వారా, లేదా ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు సహకరించాలని ఆయన కోరారు. జనగణనకు ఎవరైనా అడ్డంకులు సృష్టించినా, తప్పుడు సమాచారం ఇచ్చినా క్రిమినల్ చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జనగణన ఎన్యూమరేటర్లుగా 80 శాతం మంది స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులనే కలెక్టర్లు నియమించారని, మిగిలిన 20 శాతం మంది ఇతర శాఖల ఉద్యోగులని చెప్పారు. వారికి సమాచారం ఇస్తే ఏమౌతుందో భయాందోళన చెందనవసరం లేదన్నారు, రాష్ట్రంలో ఈనెల 16 నుంచి స్వీయ గణన విధానం ప్రారంభమై, 30 వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు ప్రభుత్వ ఉద్యోగ అధికారులకు సహకరించి జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.

# బస్ షెల్టర్ ను ప్రారంభించిన బొజ్జల బృందమ్మ



**శ్రీకాళహస్తి, పబ్లిక్ టుడే:** మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి జ్ఞాపకార్థం, అయన జన్మదినం సందర్భంగా కాపుగున్నేరి మాజీ సర్పంచ్ జగదీశ్వర రెడ్డి, కాపుగున్నేరి, ఇసుకగుంటల వద్ద నిర్మించిన బస్సు షెల్టర్లను, బొజ్జల బృందమ్మ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, చెంచయ్య నాయుడు, మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, పిఏసి చైర్మన్ బత్తిరెడ్డి, సీనియర్ నాయకులు జగన్నాథం నాయుడు, యూనిట్ ఇంచార్జులు దామోదర్ రెడ్డి, శ్రీనివాసులు, బూత్ ఇంచార్జిజూలు సుదర్శన్ రెడ్డి, శివకుమార్ రమేష్ నాయుడు, బాలాజీ నాయుడు, కుమార స్వామి గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీసోమేశ్వర స్వామి కుంబాభిషేకంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



**శ్రీకాళహస్తి, పబ్లిక్ టుడే:** మండలంలోని వెలంపాడు గ్రామంలో శ్రీ సోమేశ్వర స్వామి పున ప్రతిష్ట మహా కుంభాభిషేకం మహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సి వి నాయుడు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వారికి గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్దఎత్తున ఆహ్వానం పలికి సోమేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మునికృష్ణమ నాయుడు, పెంచల్ రెడ్డి, మల్లికార్జున నాయుడు, అమర్నాథ్, అనంత్, చెంచయ్య, హేమంతు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అంజూరు సుధాకర్, జి.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయండి

**- రవాణా కార్మికులను ఆదుకోండి**

**- రవాణా కార్మికులకు వెల్ఫేర్ బోర్డులను తక్షణం ఏర్పాటు చేయాలి**

**- సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం**






**తిరుపతి, పబ్లిక్ టుడే :** అసంఘటిత పరమాణారంగా రవాణా కార్మికులకు వెల్ఫేర్ బోర్డులను తక్షణం ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భారతి మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఎం వి ఎస్ నాయుడు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి లోవా రెడ్డి తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఆకుల సతీష్ కుమార్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఆకుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టరేట్ ఎదుట గురువారం మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో 90 శాతం మంది ఆ సంఘటన కార్మికులు పనిచేయడం ద్వారా ప్రగతి పదంలో దేశం నడుస్తోందని తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ రవాణా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ కార్మికులు నిద్రలేచినప్పటి నుంచి రాత్రి పడుకునే అంతవరకు సమాజం కోసం పనిచేస్తూనే ఉంటారన్నారు. ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ సమ్మెలోకి వెళితే కూరగాయల నుంచి గ్యాస్ నుంచి ఆహారపదార్థాల నుంచి అన్ని రేట్లు పెరిగిపోతాయని, నోటి కాడికి అన్నం రావాలంటే ట్రాన్స్పోర్టరు రంగం 24 గంటలు రాత్రంతా పగలనకా పని చేస్తేనే కాలచక్రం ముందుకు నడుస్తోందని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు అసంఘటిత రంగ కార్మికులకు పాలక పక్షాలు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ ఇంటి యజమాని కోల్పోయి ఆ కుటుంబం వీధిన పడకుండా ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలు పరిహారం అందుతుందన్నారు. వారి పిల్లలకు విద్య వైద్యం అందించాలని కోరారు. ప్రత్యేక రుణాలు అందించి ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులను సంపూర్ణంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఫోటో తీసి చలానా కట్టి విధానాన్ని పాలకులు మానుకోవాలని కోరారు. తిరుమల తిరుపతి మధ్య టాక్సీలు నడుపుకునే డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమల కొండలపై ప్రైవేట్ టాక్సీ డ్రైవర్లపై ట్రాఫిక్ నియంత్రణ పేరుతో ట్రాఫిక్ పోలీసులు చేస్తున్న అనవసర వేధింపులను తక్షణమే ఆపాలి, ప్రైవేట్ టాక్సీ డ్రైవర్ల హక్కులను కాపాడాలి. తిరుమలలో ప్రైవేట్ టాక్సీలపై విధించిన మూడు నెలల 'నో ఎంట్రీ' ఆంక్షలను వెంటనే రద్దు చేసి, తిరుమల ట్రాఫిక్ పోలీసుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్.టి.ఎ లో కార్పొరేట్ కంపెనీల ప్రవేశాన్ని రద్దు చేయాలి, ప్రస్తుతం కొనసాగుతున్న, దీర్ఘకాలంగా సేవలందిస్తున్న డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులకే ప్రాధాన్యత ఇస్తూ వారి జీవన ఆధారం కల్పించాలి డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు వేరువేరుగా సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి ఆదుకొని పక్షంలో ఎంతటి ఉద్యమాలకైనా బిఎమ్ఎస్ వెనుకాడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ల కు వినతిపత్రం అందజేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వర్ణలత వైస్ ప్రెసిడెంట్ శివశంకర్, భవనం నిర్మాణ రంగ విభాగం కన్వీనర్ సుకుమార్ సహాయ కార్యదర్శి సుబ్బన్న కోశాధికారి రవికుమార్ టిటిడి కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పవన్ సహాయ కార్యదర్శి జె కమల్ సింగ్, తిరుపతి రైల్వే స్టేషన్ శ్రీ సుదర్శన ఆదర్శ ఆటో స్టాండ్ అధ్యక్షుల ఐఏఎస్ కాజా, ఎస్వీఎస్ సుమో స్టాండ్ అధ్యక్షులు రమణ, తిరుపతి కార్పెంటర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కెవి రత్నం, కార్యదర్శి వి కుప్పాచారి, కోశాధికారి దేవరాజులు, గౌరవ అధ్యక్షులు బలరాం రెడ్డి ఉపాధ్యక్షులు, ఎన్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆటో సుమో కార్మికులు సిమ్స్ కార్పెంటర్లు టీటీడీ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వల్లమేడు పాఠశాలలో అంబేత్కర్ జయంతి

**- మదర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వస్తువుల పంపిణీ**





**వాకాడు, పబ్లిక్ టుడే:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేత్కర్ జయంతిని పురస్కరించుకొని, మదర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వల్లమేడు పాఠశాలలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు వాకాటి సంపత్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్యం, పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు ఉపయోగకరమైన వస్తువులను పంపిణీ చేశారు. ముఖ్యంగా బట్టా సునీల్ కుమార్ – ప్రతిమ దంపతులు తమ ఉదారతను చాటుకుంటూ పాఠశాల అవసరాల నిమిత్తం వాటర్ కాన్, కుళాయి పాత్రతో పాటు విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ కోసం వెయిట్ మిషన్ను విరాళంగా అందజేశారు. అదేవిధంగా, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని 40 మంది విద్యార్థినీ విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, అంబేత్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయమని కొనియాడారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని, విద్యార్థులు అంబేత్కర్ను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పేద విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొంటూ, మదర్ సొసైటీ సేవలను అభినందించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వర రావు మాట్లాడుతూ, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ బాటిల్స్, ఇతర సామగ్రిని అందజేయడం మదర్ సొసైటీకి విద్యార్థుల ఆరోగ్యంపై ఉన్న బాధ్యతను తెలియజేస్తుందని అన్నారు. విద్యార్థుల కోసం ముందుకు వచ్చిన దాతలు బట్టా సునీల్ కుమార్ – ప్రతిమ దంపతులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నవారు ఇలాంటి పాఠశాలలను ఆదుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షులు కాల వల్లిప్రసాద్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు తీపలపూడి రమణయ్య, వల్లమేడు నీటి సంఘం అధ్యక్షులు మీజూరు వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన వస్తువులను అందించినందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మదర్ సొసైటీకి, దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటా

## - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్



**తిరుపతి ప్రెస్ క్లబ్, పబ్లిక్ టుడే :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నన్ను తీసుకోవడం పట్ల గొల్ల నరసింహ యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు. నాడు ఎన్టీ రామారావు నుంచి నేడు చంద్రబాబు నాయుడు, లోకేష్, వరకు తెలుగుదేశం పార్టీలో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూనే ఉన్నదని అన్నారు. పార్టీ పొలిట్ బ్యూరోలో,రాష్ట్ర స్థాయి కమిటీలలో అధిక ప్రాధాన్యత బీసీలకు ఇచ్చారని పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్న నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పుడు పేదల ఆకలిని తీర్చడానికి కిలో రెండు రూపాయలకే బియ్యం ఇచ్చాడని, దాని కొనసాగింపుగా ఇప్పుడు ఉచిత బియ్యం చంద్రబాబు నాయుడు, లోకేష్ ఇస్తున్నారన్నారు. గతంలో ఎన్టీ రామారావు అధిక సంఖ్యలో బీసీలకు ఎమ్మెల్యే సీట్లు,ఎంపీ సీట్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచి పదవులు, అధిక మొత్తంలో ఇచ్చి, బీసీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. అంతటి ఘన చరిత్ర కలిగిన వ్యక్తిగా ఆయన నిలిచారని, ఇప్పుడు కార్యకర్తలే నాయకుడు అనే నినాదంతో నారా లోకేష్ కమిటీలో సీనియర్స్ కి, జూనియర్స్ కి, పార్టీకి కష్టపడే ప్రతి ఒక్కరికి పదవులు ఇస్తున్నారని చెప్పారు. నరసింహ యాదవ్ మాట్లాడుతూ కీర్తిశేషులు డాక్టర్ ఎన్టీఆర్ అభిమానిగా ఉంటూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావము నుండి రాజకీయ ప్రవేశం చేశానని 1982 నుంచి 83 వరకు ఎన్టీఆర్ యువసేనలో పనిచేయడం, తిరుపతి పట్టణ కమిటీ తెలుగు యువత సభ్యునిగా, టిడిపి 19 వ వార్డు తిరుపతి అధ్యక్షునిగా, కార్యవర్గ సభ్యునిగా, తిరుపతి శాసనసభ నియోజకవర్గ ఎన్నికల కమిటీ సభ్యునిగా పనిచేశానని చెప్పారు. ఇవే కాకుండా టిడిపి పార్టీ అడహాక్ కమిటీ సభ్యునిగా, 1993 నుండి 94 వరకు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశానని,1996 తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రచార కమిటీ సభ్యునిగా ఉన్నానన్నారు. నాలుగు సంవత్సరాల పాటు తిరుపతి అర్బన్ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గా పనిచేయడం,1998 నుండి 2001 వరకు తిరుపతి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్గా, 2003 నుంచి 2006 వరకు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా రెండు పర్యాయాలు పనిచేశానన్నారు. 2007లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా మొదటి అవకాశం కలిగిందని, రెండవసారి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నియమించడం, 2007 నుండి 2015 వరకు 8 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా చేశానన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా 2017 నుండి 2019 వరకు తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా చేయడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. 2020 నుండి 2025 సుమారు 5 సంవత్సరాలు తిరుపతి పార్లమెంటు అధ్యక్షులుగా కొనసాగానని అన్నారు.ఆంధ్ర రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ గా కొనసాగుతున్న సందర్భంలోనే,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియామకం చేయడం గర్వంగా ఉందని పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ లో భాగంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ కమిటీ పైన అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని మంచి పద్ధతి కాదని మీ పార్టీ వ్యవహారాలు చూసుకుంటే బాగుంటుందని మోహిత్ కు హితవు పలికారు.మీ పాలనలో మొత్తం అవినీతిమయం జరిగిందని, నెయ్యి కల్తీ నుంచి లిక్కర్ స్కామ్ వరకు అన్ని మీవే అని గుర్తు చేశారు. మా పార్టీ వ్యవహారాలలో మీ ప్రమేయం ఎందుకని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ గురించి అవాకులు చవాకులు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# తెలుగుదేశంతో బడుగులకు విడదీయలేని బంధం

## - డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, పబ్లిక్ టుడే:** తెలుగు నేలపై అణచివేతకు గురవుతూ, తీవ్రమైన నిర్లక్ష్యానికి గురైన వర్గాలకు అండగా నిలబడాలన్న సమున్నత ఆశయంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుండి బడుగు బలహీన వర్గాలకు విడదీయలేని బంధం ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్ర కమిటీలలో బడుగు బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యం కల్పించడం శుభపరిణామని అన్నారు, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిసి నాయకుడు డా.జి.దశరథాచారి, గిరిజన నాయకుడు యం.సుబ్బయ్య లకు రాష్ట్ర కార్యదర్శులుగా నియమించడం ద్వారా టిడిపిలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి ప్రాధాన్యత మరోసారి తెలియవచ్చిందని కొనియాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎప్పటికీ బిసి, యస్సీ, యస్టీ, మైనారిటీ వర్గాల పక్షమే అని, దీనికి నిదర్శనం దశరథాచారి, సుబ్బయ్య నియామకాలు అని గుర్తు చేశారు. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కృషి చేసిన సామాన్య కార్యకర్తలకు మాత్రమే వేదిక మీద స్థానం కల్పించిన లోకేష్ యొక్క ఉదార నాయకత్వం భావితరాలకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ చైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణని కలిసిన పసుపులేటి నవీన్



**శ్రీకాళహస్తి, పబ్లిక్ టుడే:** తాజ్ హోటల్లో సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణని శ్రీకాళహస్తి జనసేన యువ నాయకులు పసుపులేటి నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

# నారీ శక్తి వందన్ అధినియం చారిత్రక ముందడుగు

## - కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, పబ్లిక్ టుడే:** నారీ శక్తికి మరింత బలం చేకూర్చుతూ ప్రభుత్వ పాలనలో మహిళలకు భాగస్వామ్యం గౌరవం కల్పించే దిశగా నారీ శక్తి వందన్ అధినియం ఒక చారిత్రక ముందడుగు అని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ అన్నారు, మహిళలకు 33% రిజర్వేషన్‌ను బిల్లు ఆమోదం పొందడానికి పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభల్లో ప్రవేశ పెడుతుండడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాళహస్తిలోని బేరివారి మండపం నుంచి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు కంద్రిగ ఉమా జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రజ్ఞ శ్రీ, ఏపీరాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ నారీ శక్తి వందన్ అధినియం బిల్లు (2023) పార్లమెంటు,రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33% సీట్ల రిజర్వేషన్‌ను కల్పించే చారిత్రాత్మక చట్టమని.. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ బిల్లు) ప్రవేశపెట్టడంపై మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తోందని అన్నారు. ఇది మహిళా సాధికారతకు ఒక చారిత్రాత్మక ముందడుగు, దశాబ్దాల కల సాకారంగా భావిస్తూ, ప్రధాని మోదీ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, దేశవ్యాప్తంగా మహిళలు ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నామన్నారు.

# అంగన్వాడీలో పోషణ పట్వాడా



**శ్రీకాళహస్తి, పబ్లిక్ టుడే:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషణ పక్వాడ కార్యక్రమం మండలంలోని తొండమాన్ పురం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ శాంతిదురుగా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,పాలిచ్చే తల్లులకు శిశువుల పోషణపై సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు పరిపూర్ణ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిడిపిఓ శాంతి దుర్గ మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలు ఉన్న సమతుల్య ఆహారం అందిస్తేనే భవిష్యత్తులో రోగాలు దరి చేరవని, ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

## వైసీపీ ప్రచార విభాగం కార్యదర్శిగా నారగంటి యుగంధర్ రెడ్డి



**శ్రీరంగరాజపురం, పబ్లిక్ టుడే :** ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం కార్యదర్శిగా కొత్తపల్లి యుగంధర్ ను ఎంపిక చేసినట్టు వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటన లో తెలిపింది. గతంలో యుగంధర్ సోషల్ మీడియా అధ్యక్షులుగా పనిచేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తాను చేసిన సేవలను గుర్తిస్తూ, తనపై నమ్మకంతో తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామికి, గంగాధర నెల్లూరు నియోజకవర్గం సమన్వయకర్త కృపా లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి నా వంతు శక్తివంతం లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## 10 ఫలితాలలో వాణి విద్యార్థులు మండల టాపర్స్





**వీకోట, పబ్లిక్ టుడే :** రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో వాణి విద్యార్థులు మండల స్థాయిలో టాపర్స్‌గా నిలిచారు. మండల కేంద్రమైన వీకోటలోని వాణి విద్యాసంస్థల విద్యార్థులు సీబీఎస్సీ 10 ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన సీబీఎస్సీ పదవ తరగతి ఫలితాలలో వాణి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీబీఎస్సీ గుర్తింపు పొందిన మొదటి సంవత్సరము మరియు రెండవ సంవత్సరంలో కూడా 100% ఫలితాలు సాధించి ఉత్తమ ప్రతిభ చూపి విద్యార్థుల ప్రతిభను పాఠశాల అధినేత డాక్టర్ డి,ఆర్,బాలుగురునాథ్ అభినందించారు. మొత్తం 45 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 100% ఉత్తీర్ణత సాధించారు.హఫ్సా ఫాతిమా 435/500 మార్కులతో మొదటి స్థానాన్ని,విశాంత్ 427/500 మార్కులతో రెండవ స్థానాన్ని,షేక్ తైబా 411/500 మూడవ స్థానాన్ని పొందారు.ఈ ఫలితాలు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు మేనేజ్మెంట్ విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## కేంద్ర మంత్రి గెలుపుకు తమిళనాడు ఎన్నికల ప్రచారంలో బీజేపీ నాయకులు



**శ్రీ రంగరాజపురం, పబ్లిక్ టుడే:** తమిళనాడు రాష్ట్రం తిరుపూర్ జిల్లాలోని అవినాషి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ ఎల్ మురుగన్ తో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ రాజేంద్రన్ జిల్లా యువ మోర్చా జనరల్ సెక్రెటరీ బండి ఢిల్లీ బాబు కలిసి గురువారం అవినాశి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మురుగన్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఎలక్షన్లలో మేము ఖర్చుపెట్టిన డబ్బులు మాకు ఇవ్వండి

### - మేము ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాం
### - నారాయణవనం జడ్పీటిసి కోనేటి సుమన్ కుమార్



**తిరుపతి ప్రెస్ క్లబ్, పబ్లిక్ టుడే :** సత్యవేడు నియోజకవర్గం, నారాయణవనం జడ్పీటిసి కోనేటి ఆదిమూలం తనయుడు కోనేటి సుమన్ కుమార్ సత్యవేడు నియోజకవర్గంలో ఖర్చు చేసిన డబ్బులు మాకు తిరిగి ఇస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తామని కోనేటి ఆదిమూలం తనయుడు కోనేటి సుమన్ కుమార్ అన్నారు.గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ నాన్న ఎమ్మెల్యే కాకముందు గంగా ప్రసాద్ ఆదేశాల మేరకు నాన్నకి టికెట్ ఇచ్చారని చెప్పారు. నాన్నకు సుమారు 75 సంవత్సరాలు వయసు కలిగి, గుండె జబ్బుతో బాధపడుతున్నాడని, ఆసమయంలో జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ పరామర్శించారని చెప్పారు. సత్యవేడు నియోజకవర్గంలో కోనేటి ఆదిమూలమును చూసి ఓట్లు వేశారే కానీ, పార్టీని చూసి కాదని,ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్న అన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత టిడిపిలోనే కొంతమంది వ్యక్తులు నాన్నకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు.తెలుగు దేశం పార్టీ ఆకు వేసి అన్నం పెట్టి, అన్నం లో విషం కలపాలని ఇలాంటివి మంచి పద్ధతి కాదని పార్టీ అధిష్టానానికి సూచించారు.మేము అప్పులు చేసి పార్టీ కోసం ఖర్చు పెట్టి ఎమ్మెల్యేగా గెలిచామని,మాకు ఆ గౌరవం దక్కలేదని అన్నారు.ఒక చిన్న సమస్య వలన ఆదిమూలమును పార్టీ నుండి సస్పెండ్ చేశారని, ఇంకెవరు ఏ తప్పులు చేయలేదా? అని ప్రశ్నించారు.ఎస్సీ కి చెందిన ఎమ్మెల్యే కాబట్టి చర్యలు తీసుకున్నారని,తెలుగుదేశం పార్టీలో తప్పులు చేసిన వారిని కొందరిని పట్టించుకోలేదని ఆరోపించారు.ఎస్సీ రిజర్వేషన్ అయిన నియోజకవర్గంలో ఇన్చార్జిగా ఎస్సీ కి సంబంధించిన వ్యక్తిని ఎందుకు పెట్టలేదని నారా చంద్రబాబు నాయుడుని, నారా లోకేష్ బాబు ని సూటిగా ప్రశ్నిస్తున్న అన్నారు. పులిలా బతికే ఆదిమూలమును తెలుగు దేశం పార్టీలోనే కొంతమంది వెన్నుపోటు దారులు పిల్లిని చేశారని అన్నారు. ఎక్కడున్నా పులిపులే అన్నారు. సత్యవేడులో ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉద్యోగ బాధ్యతను పక్కనపెట్టి, రాజకీయాలు చేస్తున్నారని, దగ్గరుండి ఇసుకను తమిళనాడుకు రోజుకు 50 నుంచి 60 లోడ్లు పంపుతున్నాడని ఆరోపించారు.నేన్నటి దినం నారా లోకేష్ పర్యటన సందర్భంగా అంబేద్కర్ జయంతి రోజున ఏ ఒక్క పోస్టర్లో కానీ అంబేద్కర్ బొమ్మ పెట్టకపోవడం శోచనీయమన్నారు. నారాయణవనం జడ్పీటిసిగా, పార్టీ కార్యక్రమాలు నిర్వహించే నారాయణ వనంలో ఎలాంటి సమాచారం,గౌరవం నాకు ఇవ్వలేదని సుమన్ కుమార్ పేర్కొన్నారు.సత్యవేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పదవి కోసం ఖర్చు చేసిన డబ్బులు గంగా ప్రసాద్ ద్వారా మాకు బుధవారం లోగా ఇస్తే పార్టీ పదవికి రాజీనామా చేస్తామని చెప్పారు.తెలుగుదేశం కుటుంబంలో తప్పులు చేసినవారి అందరికీ ఒకే శిక్ష వేయాలే గాని,తక్కువ కులం వానికి శిక్ష వేసి, అగ్రకులం వారిని వదిలేయడం దేనికి సంకేతం అన్నారు.అగ్రకులం వారికి ఒక న్యాయం, ఎస్సీలకి, బడుగు,బలహీన వర్గాలకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా పోటీ చేయడం వల్ల మేము అప్పులు పాలు అయ్యామని, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, నియోజకవర్గంలో మేము పెట్టిన డబ్బులు తిరిగి ఇస్తే మా అప్పులు తీర్చుకుంటామని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గంలో మీరు ఏ కులం వారినైనా పెట్టి గెలిపించుకోవచ్చని, మాకు మా నాన్న ఆరోగ్యమే ముఖ్యమని రాజకీయాలు మాకు వద్దు అని, రాజకీయాలు మాకు కొత్త కాదని సూచించారు.పార్టీని పక్కన పెట్టి నాన్న ఆరోగ్యం చూసుకుంటామని చెప్పారు. డబ్బులు ఖర్చు కాకుండా రాజకీయాలు లేవని, డబ్బులు ఇవ్వకుండా ఒక్క పంచాయతీని కూడా గెలవలేరన్నారు. సత్యవేడు నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలకు మాకు సమాచారం ఇవ్వలేదని ఎస్పీకి, కలెక్టర్ కి చెప్పిన పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, లోకేష్ కి మానవ ధర్మంతో నియోజకవర్గంలో ఖర్చు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చి, దళితుడికి న్యాయం చేయాలని కోరారు. సత్యవేడులో రాజీనామా అనంతరం మీరు ఎవరినైనా పెట్టి గెలిపించు కోవాలని, అప్పుడు కోనేటి ఆది మూలం ధైర్యం, అయన ఏమిటి అనేది తెలుస్తుందని చెప్పారు.

## వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ విభాగ కార్యదర్శిగా జె.రమేష్



**రొంపిచెర్ల, పబ్లిక్ టుడే:** వైఎస్సార్సీపీ చిత్తూరు జిల్లా ఎస్సీ విభాగ కార్యదర్శిగా రొంపిచెర్ల మండలానికి చెందిన జె.రమేష్ ను నియమిస్తూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నందుకు గుర్తింపుగా పార్టీ పదవులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ మంత్రి, పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి ఆదేశాల మేరకు పార్టీ నియమ నిబంధనలకు లోబడి, వైఎస్సార్సీపీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా నిరంతరం కృషి చేస్తామని అన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేసినందుకే తమకు ఈ గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో మరింత అంకితభావంతో పనిచేస్తామని అన్నారు.